# పెన్ పవర్

9th HAPPY ANNIVERSARY

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు

సంవత్సరాల ప్రయాణం

సంపుటి : 10 | సంచిక : 356 | పేజీలు : 4+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | గురువారం 5 సెప్టెంబర్ 2024

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


# హైడ్రా పేరుతో బెదిరిస్తే జైలుకే

- డబ్బులడిగితే పోలీసులకు ఫిర్యాదు చేయండి
- ఏసీబీ ఆఫీసర్లకూ కంప్లయింట్ చేయొచ్చు
- సామాజిక కార్యకర్తల ముసుగులో బిల్డర్లకు బెదిరింపులా?
- హైడ్రాను నీరుగార్చేందుకు యత్నిస్తే కఠిన చర్యలు
- కమిషనర్ రంగనాథ్ సీరియస్ వార్నింగ్
- అమీన్ పూర్ లో వసూళ్లకు పాల్పడుతున్న విప్లవ్ అరెస్ట్



హైదరాబాద్ పెన్ పవర్: హైడ్రా పేరుతో ఎవరైనా బెదిరిస్తే జైలుకు పంపుతామని కమిషనర్ రంగనాథ్. సామాజిక కార్యక ర్తలుగా చెలామణి అవుతున్న కొందరు బిల్డర్లను బెదిరిస్తూ వసూళ్లకు పాల్పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. హైడ్రా లో తమకు ఉన్నతాధికారులతో పరిచయాలున్నాయని బెదిరింపులకు దిగుతున్నారని అన్నారు. హైడ్రాను నీరుగార్చే ప్రయత్నాలపై కొరడా ఝుళిపిస్తామని చెప్పారు. బిల్డర్లను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. హైడ్రా పేరుతో కానీ, తన పేరుతో గాని ఎవరైనా బెదిరింపులకు పాల్పడినా, డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేసినా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఏం బీ అధికారులకూ కంప్లయింట్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

**'రంగనాథ్ నాకు బాగా తెలుసు'**

సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ లో ఓ నిర్మాణ సంస్థ బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ స్టార్ట్ చేసింది. తాను సోషల్ యాక్టివిస్ట్, సోషల్ వర్కర్ అని ప్రచారం చేసుకుంటూ బండ్ల విప్లవ్ సిన్హా అనే వ్యక్తి సదరు బిల్డర్ ను బెదిరించారు. నిర్మాణ పనులు చూసేందుకు వస్తున్న కస్టమర్లకు అసత్య ప్రచారం చేస్తున్నాడు. తనకు రూ. 20 లక్షలు ఇవ్వాలని లేకుంటే హైడ్రాకు ఫిర్యాదు చేస్తానని, పత్రికల్లో రాయిస్తానని పిస్తా హౌస్ వద్ద కలుద్దామని చెప్పి పిలిపించాడు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ తో తనకు క్లోజ్ ఫ్రెండ్షిప్ ఉందని చెప్పి కలిసి దిగిన ఫోటోలు చూపించాడు. అమీన్ పూర్ ఏరియాలో ఎలాంటి విషయమైనా రంగనాథ్ తననే అడుగుతారని, తనకు డబ్బు ఇవ్వకుంటే మీ నిర్మాణాలను కూల్చేయి స్తానని, పత్రికల్లో తప్పుగా రాయిస్తానని బెదిరించాడు. హైడ్రా పేరిట బెదిరింపులకు పాల్పడుతున్న డాక్టర్ బండ్ల విప్లవ సిన్హా పై బిల్డర్లు వాడల రాజేంద్రనాథ్, మంజునాథ్ రెడ్డి పోలీసులకు పిర్యాదు చేశారు. దీంతో విప్లవ్ ను పోలీసులు అరెస్టు చేశారు.

**కూల్చివేతలకు బ్రేక్.. రంగనాథ్ బిజీ**

గ్రేటర్ పరిధిలో మాన్సూన్ సహాయక చర్యల్లో హైడ్రా బృందాలు ఉన్నాయి. దాంతో సిటీలో కూల్చివేతలకు హైడ్రా బ్రేక్ ఇచ్చింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మాత్రం బిజీగా ఉన్నారు. వర్షం ఉన్న సమయంలో వాటర్ లాగిన్ పాయింట్స్, లోతట్టు ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. ఆ ప్రాంతాలు నీట మునిగేందుకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. చెరువుల పక్కన నిర్మించిన కాలనీల్లో పర్యటిస్తున్నారు. నీరు ఉన్నప్పుడే ఆ ప్రాంతాలను సందర్శించి మార్క్ చేసుకుంటున్నారు. తర్వాత నోటీసులు అందజేసే అవకాశం ఉంది.

## వరద బాధితులకు అండగా పవన్..

**తెలుగు రాష్ట్రాలకు రూ.6 కోట్ల భారీ విరాళం**



- తెలంగాణకు రూ.1 కోటి, ఏపీలోని 400 పంచాయతీలకు రూ.4 కోట్ల విరాళం ప్రకటించిన పవన్ కల్యాణ్
- తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్కు ఇస్తున్నట్లు చెప్పిన పవన్ కల్యాణ్
- ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్కు రూ.1 కోటి ప్రకటించిన ఏపీ డిప్యూటీ సీఎం
- 400 పంచాయతీలకు ఒక్కో పంచాయతీకి రూ.1 లక్ష చొప్పున విరాళం

వివరాలు 2లో..

## వరద బాధితులకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీల నెల జీతం విరాళం



- వరద బాధితులను ఆదుకోవాలని కేసీఆర్ నిర్ణయించారన్న హరీశ్ రావు
- సర్వం కోల్పోయిన ప్రజలకు అండగా నిలవాలని నిర్ణయించినట్లు వెల్లడి
- బాధితులను ఆదుకోవడానికి ప్రజలు ముందుకు రావాలని సూచన

వివరాలు 2లో..

## రాహుల్ ఆలోచన నచ్చే కాంగ్రెస్కు మద్దతిచ్చా



హైదరాబాద్ పెన్ పవర్:కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడానికి కార ణం.. రాహుల్ గాంధీ చెప్పిన ఆలోచన తనకు బాగా నచ్చిందన్నారు ఎమ్మెల్సీ కోదం దరాం . సామాజిక అసమానతలు తొలగిం చినప్పుడు రాజకీయ సమానత్వం లభిస్తుంద న్నారు. హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరా నికి గ్రామసభలో ఎమ్మెల్సీ కోదండరామ్ కు ఆత్మీయ పౌర సన్మానం జరిగింది.. ఈ సందర్భంగా మాట్లాడిన కోదండరాం.. ఉద్యమ విలువలకు

వివరాలు 2లో..

## అధికారం పోయిన మైకం నుంచి హరీశ్ బయటకు రావాలె



అహైదరాబాద్ పెన్ పవర్:ధికారం పోయిన మైకం నుంచి హరీశ్ రావు బయటకు రావడం లేదని విమర్శించారు పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో డిప్యూటి సీఎం భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మల, మహబూబాబాద్ లో మంత్రి సీతక్క పర్యటిస్తూ సహాయక చర్యలు అందిస్తున్నారని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువుల పరిస్థితిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షిస్తున్నారని..సూర్యాపేట్, హుజూర్ నగర్ లో పర్యటిస్తున్నారని తెలిపారు. ప్రతిపక్షాల రాజకీయ విమర్శలకు ఇది సమయం కాదన్నారు .వరదలో 7వేల కోట్ల నష్టం జరిగిందన్నారు. తక్షణ సాయం కోసం కేంద్ర ప్రభుత్వం 2వేల కోట్లు విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీకి లేఖ రాశారని తెలిపారు జగ్గారెడ్డి.

## తెలంగాణలో గ్రీన్ బెంచ్?.. లేదా రాష్ట్ర స్థాయి గ్రీన్ ట్రిబ్యునల్!



- కాలుష్యం, చెరువుల కేసులకు సత్వర పరిష్కారం
- నీటివనరులపై హైకోర్టు నియమించిన కమిటీ నివేదికలో వెల్లడి
- 13 చెరువుల్లో 1,100 ఆక్రమణలను గుర్తింపు
- ఎఫ్టీఎల్ పై అధ్యయనం అవసరమని వెల్లడి

వివరాలు 2లో..

హైదరాబాద్ పెన్ పవర్:నీటి వనరుల సంరక్షణ, కాలు ష్యం, పర్యావరణ సమస్యలను పరిష్కరిం చేందుకు ఎన్జీటీ తరహాలో రాష్ట్రంలో గ్రీన్ బెంచ్ ఏర్పాటయ్యే అవకాశం ఉంది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్ లో ఈ తరహా బెంచ్ లు ఉన్నాయి. చెరువులు, కుంటలు, నీటి వనరుల ఆక్రమణలపై హైకోర్టుకు ఫిర్యాదులు వెల్లువెత్తడంతో దీనిపై ఉన్నత న్యాయస్థానం కమిటీ వేసింది. ఈ కమిటీ 13 నీటి వనరులను పరిశీలించి

## ప్రకృతి విపత్తును అపగలిగే శక్తి ఎవరికీ లేదు



హైదరాబాద్ పెన్ పవర్: భారీ వర్షాలు, విపత్కర పరిస్థితుల్లో ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని -మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రకృతి విలయ తాండవం చేస్తున్నప్పుడు మనమందరం జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో క్యాబినెట్

వివరాలు 2లో..

## తెలుగు రాష్ట్రాల్లో ఏరియల్ సర్వే నిర్వహించాలి

**అమిత్ షాకు కిషన్ రెడ్డి, బండి సంజయ్ విజ్ఞప్తిలి**

- కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాకు విజ్ఞప్తి చేసిన తెలంగాణ నేతలు
- విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి
- అధికారిక ప్రకటన వెలువడే అవకాశం

వివరాలు 2లో..



## 'కనబడుట లేదు' అంటూ కేసీఆర్ బొమ్మతో హైదరాబాద్ లో పోస్టర్లు

**తెలంగాణలో భారీ వర్షాలు**

**ఇంతవరకు స్పందించని కేసీఆర్**

**విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు**




హైదరాబాద్ పెన్ పవర్:బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 'కనబడుట లేదు' లేదు అంటూ పోస్టర్లు వెలిశాయి. హైదరాబాద్ లో ఈ పోస్టర్లు దర్శనమిస్తున్నాయి. 'కేసీఆర్ మిస్సింగ్' అంటూ పోస్టర్లపై ప్రింట్ చేశారు. "రెండుసార్లు అధికారం ఇచ్చిన ప్రజలు వరదల్లో నానా ఇబ్బందులు పడుతుంటే పత్తాలేని ప్రతిపక్ష నేత కేసీఆర్" అంటూ పోస్టర్లలో విమర్శించారు. భారీ వర్షాలు, వరదలతో తెలంగాణ అతలాకుతలం అయిన సంగతి తెలిసిందే. ఇంత విపత్తు జరిగినా కేసీఆర్ ఇంతవరకు స్పందించలేదు. కనీసం సోషల్ మీడియాలో కూడా పోస్ట్ పెట్టలేదు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ కు వ్యతిరేకంగా హైదరాబాద్ లో

## రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం

- ఊపిరి ఉన్నంత వరకు సిద్దిపేట అభివృద్ధి కోసం కృషి చేస్తానన్న మాజీ మంత్రి
- సిద్దిపేట అభ్బివద్ధిని ఓర్వలేక అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని ధ్వజం
- ప్రతిపక్షాలపై కాంగ్రెస్ దాడులు, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆగ్రహం

వివరాలు 2లో..



